# గోలకొండ పత్రిక

Estd. 1930 | బహుమతుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ | Regd. No. H. 93

102034



**గోలకొండ పత్రిక చందా రేట్లు**

| | |
|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 |
| అర్ధ సంవత్సరానికి | 14-00 |
| మూడు నెలలకు | 7-00 |
| విడిగాని | 7 పైసలు |
| అదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.


**అక్టోబరులో కాంగ్రెసు అభ్యర్థుల జాబితా**

ముదాము మే 25

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభ్యుడు: పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడుగల శ్రీ అతుల్యఘోష్ పేదిక్కడ విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల జాబితా బహుశా అక్టోబరులో నిర్ధారింపబడి ప్రకటింపబడవచ్చునని తెలిపారు. అంతకుపూర్వమే కాంగ్రెసు ఎన్నికల మానిఫెస్టో ప్రచురణ అగుతుంది. శ్రీ ఘోష్ ఇక్కడి కెండు దినాల క్రితం వచ్చారు.


సంపుటి 19 సంచిక: 135 | హైదరాబాదు గురువారం 26-5-1966 | 4 పేజీలు 7 పైసలు


# అభివృద్ధి పథకాలసిబ్బందిఅంతా జిల్లా పరిషత్తుల ఆధీనం

ఆదివారుడు శ్రీ ఎన్.టి. రామారావు "ఏనీ ఇనత" పత్రికను మే 25 న ఆవిష్కరించినప్పటి సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగించిన చిత్రం

## పరిపాలనా సంస్కరణల సంఘసిఫారసు

## ప్రభుత్వామోదం

### పంచాయత్‌రాజ్ ఛేంబర్ కార్యవర్గ సమావేశములో మంత్రి డా. లక్ష్మీనరసయ్య వెల్లడి

కాకినాడ, మే 25

జిల్లా పరిషదధ్యక్షులిన్ని జిల్లా పరిషత్తుల స్థాయీ సంఘాల అధ్యక్షులుగా కూడా నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు రాష్ట్ర పంచాయత్‌రాజ్ మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య రాష్ట్ర పంచాయత్‌రాజ్ ఛేంబర్ కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు. జిల్లాలోని అభివృద్ధి పథకాలకు చెందిన అధికారులందరినీ జిల్లా పరిషత్‌ల అధీనంలో ఉంచడానికి కూడా ప్రభుత్వం అంగీకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

పరిపాలనా సంస్కరణల సంఘం ఈ రెండు మార్పులనూ సిఫారసుచేసి ఉంది. కాగా ఈ మేరకు పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సులన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

కాకినాడలో రేపు పంచాయత్‌రాజ్ ఛేంబర్ శాసనసభ్యేళనం ప్రారంభమవుతుంది. ఈ సమ్మేళనంలో పరిశీలనకై విషయాల పట్టికను ఈ ఛేంబర్ కార్యవర్గం తయారుచేసింది.

రేపు ఉదయం రాష్ట్ర పంచాయత్‌రాజ్ ఛేంబర్ సమ్మేళనాన్ని కేంద్ర రవాణా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభిస్తారు.

ఈ నెలలో మాస్కో వెళ్ళవలసి ఉన్న కార్యక్రమం ఒత్తిడులకారణంగా ఈ సమ్మేళనాన్ని ప్రారంభించవలసివున్న కేంద్ర సమాచార విజ్ఞాన శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కాకినాడకు తన రాకను విరమించుకున్నారు.

### కురుక్షేత్రములో ఆదిశంకరుల స్మారక చిహ్నం

కురుక్షేత్రం, మే 25

భగవద్గీతకు తొలి వ్యాఖ్యాత ఆదిశంకరుల స్మారక చిహ్నము ఒకటి కురుక్షేత్రములో గీతోపదేశం జరిగిన స్థలంలో స్థాపించబడనున్నది. తన నల్లురు శిష్యులకు శంకరాచార్యులు గీతా తాత్పర్యం ప్రవచిస్తున్నట్లు పాలరాతితో ఈ స్మారక చిహ్నము నెలకొల్పుతారు. ప్రత్యక్ష సృష్టికర్తలు విగ్రహాలు కూడా నిలువుతారు.

ఈస్మారక చిహ్నస్థాపనోత్సవం వచ్చే నెలలో జరుగుతుంది.

### ప్రభుత్వ విధానాలు మారలేదు

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటన

బొంబాయి, మే 25

జిల్లాకాంగ్రెసు అధ్యక్షాన్ని జరిగిన బహిరంగసభకు రెండు లక్షల మంది హాజరయినారు. ఈ సభలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగించారు.

దేశవిధానాలలో మార్పులు లేవని ప్రధాని శ్రీమతి గాంధీ ప్రకటించారు. దేశం పలు సమస్యలను ఎదుర్కొంటున్నదని, పొదుపాన్ని పెట్టిముందు కెనుకలుగా పాటిని పరిష్కరించవలసి ఉంటుంది అంటేకాని, ప్రభుత్వ విధానాలు మారలేదన్నారు.

వీరికి ముందు రక్షణ మంత్రి శ్రీ చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌లు ప్రసంగించారు.

### మహారాష్ట్ర నాయకుల నిరశన దీక్ష విరమణ

బొంబాయి, మే 25

మహారాష్ట్ర ఏకీకరణసమితి నాయకులు పల్లుకు గత ఆరు దినాల నుండి ముఖ్యమంత్రి శ్రీ వి. నాయక్ ఇంటి వద్ద కొనసాగిస్తున్న నిరాహార దీక్షను నేటి రాత్రి విరమించారు. మైసూరులోని మహారాష్ట్ర మాట్లాడే ప్రజలున్న ప్రాంతాలు మహారాష్ట్రలో కలుపాలని వీరు డిమాండు చేస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే.

86 సంవత్సరాల సేనాపతి బాపట్ ముఖ్యమంత్రి సమీపమున శ్రీమతి వత్సలా నాయక్ ఒకరస్సు తేనీరు నిచ్చారు. మిగిలినముగ్గురికి ఆమె నిమ్మపానీయం ఇచ్చారు.

ఈఉదయం పూనాలో పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసి కార్యవర్గ తీర్మానంపై వివరాలు తెలుసుకున్నారు. ఆయన బొంబాయి వచ్చి నివేదించిన అంశాలు ఆధారంగా వీరు పల్లురూ నేటిరాత్రి దీక్ష విరమించారు.

## బుగాండా రాజు తిరుగుబాటువైఫల్యం

### రాజప్రాసాదం ఉగాండా స్వాధీనం: కబాకాఏమైనదీ తెలియని స్థితి

కంపాలా, మే 25

బుగాండారాజు కబాకా ప్రాసాదం చుట్టూ పూర్తిగా ఒకరోజెల్లా సాగిన పోరాటం ముగిసినట్లు ఈ రాత్రికాకా వార్త చేరింది. ప్రస్తుతము పరిస్థితి ఉగాండా ప్రభుత్వస్వాధీనంలోకి వచ్చినట్లుకూడా తెలుపబడుతున్నది.

నేటి ఉదయము అర్ధ దళ్ళు దాల్పులశబ్దాలు వినిపించాయి. ఇప్పుడు అవికూడా మానివేయబడ్డాయి.

అయితే ఈవిప్లవానంతరం కబాకా ఏమైనదీ తెలియ రావడము లేదు. బుగాండా రాజు కబాకా ఆశ్రయించాడా, చనిపోయాడా అనేవిషయ్యాడా లేక మరోచోటికి పరారయ్యాడా-ఏదీ ఇంగితీ తెలియడంలేదు.

బుగాండారాజు ఫెడ్రిరాజు ప్రాసాదం ఉన్న కొండచుట్టూ సంకులసమరం సాగింది. విప్లవకారులను ఉగాండా ప్రభుత్వ దళాలు నిరోధించాయి. 42 సంవత్సరాల బుగాండారాజు పర్ఎడ్డు ముసేసా అనుయాయులు శాల్పులు సాగిస్తూ విప్లవకారుల్ని నిరోధిస్తున్నారని ఉదయం వార్తలు చేరాయి. రాజప్రాసాదం ఆవరణలోని భవనాలమంది కెలుపలి భవనాలమందికూడా శాల్పులు జరిగాయి. కబాకా ప్రాసాదం కంపాలా నిర్వాసులో పెద్ద గుట్టమీద ఉంది.

కబాకాను అరెస్టు చేసినట్లు తొలి వార్తలుబట్టి అనుకుంటున్నారు

ఉగాండానుండివిడివడి స్వాతంత్ర్యం ప్రకటించుకోవాలని బుగాండారాజు ప్రయత్నించాడని కబాకా నివసిస్తున్న ప్రాసాదం ప్రభుత్వం వశమైందని ఆ ప్రాసాదంలోఉన్న భారీ మందుగుండు సామగ్రి ఆయుధాలు ఉగాండా స్వాధీనమయ్యాయని ఈ మధ్యాహ్నం ప్రకటించింది.

ఉగాండా రాజప్రాసాదం వెలుపల గత రెండు దినాలుగా పోరాటము సాగింది. 21 మంది చనిపోయినట్లు వెల్లడించారు.

కంపాలా నగరమంతటా గతరాత్రి కర్ఫ్యూ విధించారు.

ఉగాండా అధ్యక్షుడు మిల్టన్ ఒబోటే తురాత్రి ఒక ప్రకటనచేస్తూ కబాకా తిరుగుబాటుకు ప్రయత్నించాడన్నాడు. సోమవారమునుండి సాగిన పోరాటములో వలసకు యూరోపియనులు చనిపోయారట. మిల్టన్ ఒబోటేకూడా చేరు ఉగాండా పార్లమెంటులో 90 నిమిషాల ప్రసంగము చేస్తూ కబాకా ఏమైనదీ తెల్పలేదు. కబాకా ఉగాండాలోని 70 లక్షల జనాభాలో అధిక సంఖ్యాకులున్న బాంతాలకి పాలకుడు.

### 8 రోజుల అంత ర్యుద్ధంలో దానాంగ్ నగరమంతా 80 మంది మృతి

సాయిగాన్, మే 25

గత 8 రోజులుగా దానాంగ్ నగరంలోజరిగిన అంతర్యుద్ధమువల్ల మొత్తం 80 మంది చనిపోయారు; వారిలో 19 మంది కొత్త సభ్యులు కూడా వున్నారు.

ఈనెల దానాంగ్‌నగరములోమృతులను సమాధిచేయడం ప్రారంభించారు.

క్రమంగా నేడుదానాంగ్‌లో సాధారణ కార్యక్రమాలు మొదలయ్యాయి. సివిలియన్ రేపు తిరిగి పనికి రాకపోవలసి విడుదలైంది దుకాణాలు తెరిచారు.

నగర వీధులలో సైనికుల కావలా కొనసాగుతున్నది.

### 1969 అక్టోబరులోగా పూర్తిమద్యనిషేధం

అఖిలభారత నిషాబందీ సంఘం ఆభ్యర్థన

లక్నో, మే 25

1969లో గాంధీ శత జయంత్యుత్సవం లోగా దేశవ్యాప్తముగా పూర్తి మద్యనిషేధాన్ని అమలుపరచ వలసిందిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలన్ని కోరుతూ ఆలిండియా నిషాబందీ నిషేధ్యతుమ పార్టీయుద్ధవీర్ సింగ్ కోరారు. మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ మున్నగు రాష్ట్రాలలో మంది 10 మంది నిషాబందీ కార్యకర్తలకు అమలుపరచ శిక్షణ శిబిరాన్ని పార్టీ యుద్ధవీర్ సింగ్ ప్రారంభించారు. మద్యనిషేధాన్ని అమలు పరచాలని ప్రభుత్వాన్ని ఆలస్యపెట్టేందుకు మత విద్యా సంస్థలు ముందుకు రావాలని అయనకోరారు. మద్య నిషేధములో మద్దతుగా నేడు ఎన్నికల్లో ఓటు చేయరాదని కూడా ఆయన కోరారు.

### రాయపూరు ప్రాంతాలలో జూన్ 9 న ప్రధాని పర్యటన

రాయపూర్, మే 25

రాయపూర్ జిల్లాలోని కొరత ప్రాంతాలలో జూన్ 9 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పర్యటిస్తారు. కేంద్రదిప్యూటి హోం మంత్రి శ్రీ వి. వి. శుక్ల ఈవంగతి చెప్పారు.

## శ్రీమతి ఇందిరాగాంధీ మధ్యేమార్గావలంబన

### పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో భారత విదేశాంగశాఖ ఉపమంత్రి దినేష్‌సింగ్ వివరణ

న్యూయార్క్, మే 25

కాంగ్రెసు పార్టీలో శ్రీమతి ఇందిరా గాంధీపై తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి కనుక ఆమెకు పదవి పోయేప్రమాదము వచ్చిందని భావించరాదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

గయానా స్వాతంత్ర్య దినోత్సవానికి భారత ప్రతినిధిగా విచ్చేసారు. అక్కడ విలేకరులతో భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి, శ్రీమతి పార్థసారథితో వీరు గయానా వెళ్ళారు.

కొందరు స్వార్థ దృష్టితో శ్రీమతి గాంధిని విమర్శిస్తున్నారని శ్రీ దినేష్ సింగ్ విమానాశ్రయములో పత్రికల వారికి చెప్పారు.

పార్టీలోనూ, పార్లమెంటులోనూ ప్రధానిని కొందరు విమర్శిస్తున్నారు. కాని, తండ్రి మూల విధానాలనే పాటిస్తున్నందున దేశ ప్రజలు వీరిని మెచ్చు కొంటున్నారన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానము తెలుపుతూ, విమర్శకులు కొందరు ప్రధాని రష్యా ఒత్తిడికి లొంగు తున్నదంటున్నారు; మరి కొందరు అమెరికా ఒత్తిడికి లొంగుతున్నారు అని అనటాన్నిబట్టి వీరు, దేశప్రయోజనాలకు అవసరమైన మధ్యేమార్గాన్ని అనుసరిస్తున్నారని స్పష్టమవుతున్నదన్నారు.

ఉపమంత్రి తిరుగు ప్రయాణములో కెల్గిరీ, కైరోలను సందర్శిస్తారు.

### నైజీరియా వైమానిక దళ ఉద్యోగులకు శిక్షణ

హైదరాబాద్, మే 25

గత 18 నూపాలుగా ఇక్కడపనిం చేటు నైజీరియా దళం తాలూకు జెట్ విమాన బోధక శిక్షణ కేంద్రములో శిక్షణ పొందుతున్న ఏడుగురు నైజీరియా వైమానికదళ ఉద్యోగుల శిక్షణ జాబాపు పూర్తి కావస్తున్నది. వీరిలో ఒకరు మేంపైలెట్ విమానంలో మరొకరి సహాయంలేకుండా విమానంనడుపుతూ ఒంటరిగా ప్రయాణంచేసి రాగలిగారు. ఈ విభాగంలో ఇంతకుముందు మిత్రదేశాలనుంచి వచ్చే శిక్షణార్థులకుశిక్షణ పొందడాన్ని కల్పించేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ పథకంక్రింద అడుగుడు నైజీరియా వైమానిక దళ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఇలావచ్చే శిక్షణార్థులసుశాలతవైమానికదళ కేంద్రములోగాని దేశంలో ఇతర సాంకేతిక శిక్షణ సంస్థలో గాని చేర్చుకోవడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో భారత వైమానిక దళానికిచెందిన లోదకులను విదేశాలకు పంపడం జరిగింది. ఇలా మనదేశంనుంచి వెళ్ళిన లోదకులు సంయుక్తరాజ్యాలలో రివిట్, ఇటాలులో విమానలోదకులకు, నాటో దళాలకు శిక్షణ ఇస్తున్నారు.

### భారత్‌కు ఫ్రాన్స్‌చే ఒకకోటి ఫ్రాంకుల అప్పు

పారిస్, మే 25

భారతదేశం ప్రస్తుతం యెదుర్కొంటున్న ఆహార క్లిష్టతను పరిష్కరించడానికి ప్రెంచి ప్రభుత్వం ఒకకోటి ఫ్రాంకుల (714 వేల పౌండ్లింగ్ విలువ) అప్పు ఇస్తున్నట్టు ప్రెంచి ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

నిన్న ప్రెంచి విద్యాశాఖ కార్యదర్శి పెనేట్‌లో పైఅంశం ప్రకటిస్తూ ఈ మొత్తము అప్పు ప్రధానముగా పాలపొడికు, కిమినంహార్క్ పొషధాలకు వినియోగించుకోగలరని తెల్పారు.

ఈ సామగ్రిని ఇంతకు పూర్వ మే భారతదేశానికి వారంలో రవాణా చేశారు.

### రష్యా నుండి రసాయన ఎరువుల సప్లయిలు

#### స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా దిగుమతుల నిర్వహణ

న్యూఢిల్లీ, మే 25

రష్యా నుండి 14 వేల టన్నుల పొటాష్ పలుకులు, 11500 టన్నుల యూరియా దిగుమతి చేయుటానికి సంప్రదింపులు పూర్తయ్యాయి. రెండవ వారంలో వీటి సప్లయి ప్రారంభమౌతుందని తెలుసున్నది.

ఈ దిగుమతులు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించబడుతాయి. ఢిల్లీలోని వాణిజ్య ప్రతినిధులతో ఈ చర్చలు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నిర్వహించింది.

ఇంతకు పూర్వం జరిగిన ఒక ఒప్పందము ప్రకారం భారతదేశానికి 160 వేల టన్నుల అమ్మోనియం సల్ఫేట్ సప్లయి అవుతుంది.

### ఇక్షీ రిట్ దరఖాస్తు త్రోసివేత

#### కాశ్మీర్ హైకోర్టుదే

శ్రీనగర్, మే 25

రాజగోపాలయ్యర్ విచారణా సంఘం అస్తిత్వాన్ని 966 జనవరి 31 నుండి జూన్ 30 వరకూ పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వము జారీచేసిన ఉత్తర్వులు చెల్లవేరదని మాజీ ప్రధాని బక్షీగులాం మహ్మద్, ఎం.ఎల్.సి. శ్రీ మదన్‌లాల్ లుపెట్టుకున్న రెండు రిట్ దరఖాస్తుల్ని జమ్ము-కాశ్మీర్ హైకోర్టు పూర్తిజేసి వేసి త్రోసి పుచ్చింది.

### 1200 శాసన సభా స్థానాలకు పి.ఎస్.పి. పోటీ

మార్గావో, మే 25

వచ్చే జనరల్ ఎన్నికలలో 12 వందల శాసనసభ స్థానాలకూ, 140 లోకసభ స్థానాలకూ ప్రజా సోషలిస్టుపార్టీ పోటీచేయనిశ్చయించినట్లు ఆ పార్టీ కార్యవర్గం ప్రకటించింది.

### శక్తికై 150 కోట్లు అధికముగా పాక్ వ్యయం

న్యూఢిల్లీ, మే 25

పాకిస్తాన్ గత సంవత్సరముకన్నా ఈ సంవత్సరం 150 కోట్ల రూపాయలను అధికంగా రక్షణకై వ్యయ ము చేయదలచినట్లు ప్రకటించదలచినట్లు తెలుస్తున్నది, అటు గిల్జిట్ ప్రాంతంలోనూ, ఇటు ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలోనూ జరుగుతున్న వివిధ నిర్మాణాలు, నెలకొల్పబడుతున్న సైనిక స్థావరాలకి ఇటు రక్షణ వ్యయాన్ని అధికం చేయవలసినట్లు ప్రకటన, పాకిస్తాన్ సమరవ్యూహంలో పూర్తిగా ముగిగిపుచ్చడం ప్రభవరుస్తున్నది.

(యు.పి. యస్.)

### వియత్నాంలో చివరి వరకూ పోరాడతాం

#### అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్కు ప్రకటన

న్యూయార్క్, మే 25

దక్షిణ వియత్నాంలో ఎన్నకొనబడే ప్రభుత్వం, అమెరికా వారు తమ దేశం విడిచిపోవాలని కోరదని కామాలిస్తున్నట్లు అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ అన్నారు.

కమ్యూనిస్టులను ఎదుర్కొనుటే వియత్నాంలో తమ లక్ష్యమని వీరు అన్నారు.

వియత్నాం యుద్ధాన్ని విస్తరించకుండా చూడాలని అన్యరాజ్య సమితి కార్యదర్శి ఉథాంట్ సూచనపై ఇది వీరి వ్యాఖ్య.

ఆగ్నేయ ఆసియా సమస్యల పరిష్కారానికి ఉత్తర వియత్నాము, చైనా ప్రభుత్వాలు అంగీకరించక పోవటం విచారకరమన్నారు.

దక్షిణ వియత్నాంను కబళించాలని పెకింగు పద్ధతులో ఉత్తర వియత్నాం కబళించాలని చూస్తున్నంత కాలము, వియత్నాం నుండి అమెరికా వైదొంగదని రస్క్ అన్నారు.

### పదిపేల టన్నుల నెల్లూరు బియ్యం

#### మద్రాసు రాష్ట్రానికి మార్పు

మద్రాసు, మే 25

వదిపేల టన్నుల నెల్లూరు ముడి బియ్యం ఆంధ్రప్రదేశ్ నుండి మద్రాసుకు బదిలీచేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇందుకుగా మద్రాసు ప్రభుత్వం కేరళకు 10 వేల టన్నుల ఉప్పుడు బియ్యం పంపిస్తుంది.

కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖతో చర్చలు ముగించుకొని ఢిల్లీనుండి తిరిగివచ్చిన మద్రాసు ఆహారశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. వలియార్ ఈ విషయం విమానాశ్రయంలో తెలియజేశారు.

### ప్రభుత్వ విధానాలు మారలేదు

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటన

బొంబాయి, మే 25

జిల్లాకాంగ్రెసు అధ్యక్షాన్ని జరిగిన బహిరంగసభకు రెండు లక్షల మంది హాజరయినారు. ఈ సభలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రసంగించారు.

దేశవిధానాలలో మార్పులు లేవని ప్రధాని శ్రీమతి గాంధీ ప్రకటించారు. దేశం పలు సమస్యలను ఎదుర్కొంటున్నదని, పొదుపాన్ని పెట్టిముందు కెనుకలుగా పాటిని పరిష్కరించవలసి ఉంటుంది అంటేకాని, ప్రభుత్వ విధానాలు మారలేదన్నారు.

వీరికి ముందు రక్షణ మంత్రి శ్రీ చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌లు ప్రసంగించారు.

### కుటుంబ నియంత్రణ చిత్రాలనుంకొనేరోజులుపోయాయి

#### ఐక్యరాజ్యసమితి ప్రదానోత్సవంలో ప్రధాని ఇందిర అభిభాషణ: పరిశ్రమకు పూర్తిసహాయానికై సమాచారశాఖ మంత్రి ప్రస్తావన

న్యూఢిల్లీ, మే 25

దేశంలో పారిశ్రామిక సామ్యత సుపరిపాలనకు తలపెట్టిశాలు శక్తిమంతమైన ప్రక్రియ అని నేడు 1966 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆహారమతుపందుకున్న చిత్రాలకు ఆహారమతి ప్రదానం కానిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు. తలపెట్టిశాలు కేవలం వినోదం కల్పించేవి అనే అభిప్రాయము ఉండవలసిన రోజులు పోయాయి, జాతీయ సమైక్యత విద్యాభివృద్ధి సాధనకు తలపెట్టిశాలు ప్రోత్సహపాత్ర వహించాలని సర్వశాస్త్రాలు గుర్తించబడింది అని శ్రీమతి ఇందిర పేర్కొన్నారు.

విజ్ఞానభవన్‌లో నేడు జరిగిన యీ ఆహారమతి ప్రదానోత్సవానికి పలువురు నిర్మాతలు, కళాకారులు, దర్శకులు హాజరైనారు.

సమాచారశాఖ మంత్రి శ్రీ రాజ బహద్దర్ సాగతోపన్యాసమిస్తూచలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల్ని పేర్కొని జాతీపరిష్కారానికి తోడ్పడగల పథకాల్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

రాష్ట్రపతి పారితోషికాన్ని అందుకొన్నమళయాళంచిత్రం "చెమ్మీన్"ను ప్రధాని శ్రీమతిఇందిర ప్రశంసించారు ఉత్తమ నిర్మాతకు 20 వేలు, దర్శకునికి 5 వేలు బహుమతులు కూడా లభించాయి. ఈ చిత్రానికి మూలమైన చెమ్మీన్ మళయాళ నవల ఆంగ్ల తర్జుమా గ్రంథాన్ని చదివి తాను ఆనందించానని ప్రధాని అన్నారు.

సమాచార మంత్రి శ్రీ రాజ బహద్దర్ ఈవాడు భారతీయ చిత్రాలకు విదేశాలలో గిరాకీ హెచ్చుతున్నదని భారతీయ చిత్రాలు దేశానికి ముందుముందు ప్రధానమైన విదేశీ ద్రవ్యార్జనకు తగిన పరిపన్నేట్లున్నాయని అన్నారు. తలపెట్టిన పరిశ్రమాభివృద్ధికి చేయగల సహాయమంతా చేయడానికి ప్రభుత్వము తలపెట్టిందన్నారు. ఆర్థిక లోపంల్ల, ముడిఫిలిం కొరత వల్ల, స్టూడియో సౌకర్యాలు లేక, సినిమా హాళ్లలోటుపల్ల అధిక పన్నుల భారంవల్ల పరిశ్రమ ఇబ్బందుల పాలవుతున్నట్లు కూడా శ్రీ రాజబహద్దర్ ప్రస్తావించారు.

ప్రజాశక్తి

అంజలి

బంగారు తిమ్మరాజు

గివ సంయుక్త వారం

ఎల్ దియా ఓర్ లియా

నౌరంగ్ - హైదరాబాద్

ప్యారడైజ్ - హైదరాబాద్

14 వ సంయుక్త వారం

సూరజ్

జిమ్‌ఖానా మహాల్

మినర్వా

నేటి నుండి: రీగల్ - బొగంబాబాట్

లక్ష్మీ - గుల్బర్గా



జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

పోస్టు నం. 3529/61

16 మే 1966 గురువారం


# కళ్ళెంలేని గుర్రం

—(ర)—

తీవ్రతను పెంచటానికి కృషి చేస్తూ, ఆహార పదార్థాల సంగతిని పెద్ద యెత్తున చేట్టుట ద్వారా ధరలను అదుపు చేయాలని బొంబాయి ఎఐసిసి, ఆమోదించిన ఆర్థిక పథకాల తీర్మానం చెబుతున్నది. ఇందుకు ప్రభుత్వం పెద్దయెత్తున ప్రజల నిత్యజీవితావసర వస్తువులను కొని నిల్వలను సహకార సంఘాల ద్వారా ప్రజలకు అందజేయాలని కూడా తీర్మానం సూచిస్తున్నది.

సూచనకు చూపుకు మంచిగానే వుంది. కాని ధరలు తగ్గుదలకు కాకపోయినా, నిలకడగా నిలబడేందుకు తోడ్పడుతుందని నిన్నా మొన్న వచ్చిన సమస్యలు కాదు. 1963 నవంబరు నుండి ఇవి తీవ్రతకు పెరుగసాగాయి, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు చాలా వేగంగా పెరగటం ప్రారంభించాయి. 1963 లో 100 పాయింట్లుగా ఉన్న ఆహార పదార్థాల ధరలు 1964 లో 41 పాయింట్లకూ, 1965 లో 51.7 పాయింట్లకూ పెరిగి, 1966 వ సంవత్సరం ఏప్రిల్ 30 వ తేదీ 81.1 పాయింట్లకు చేరుకున్నాయి.

ఈ విధంగా పెరుగుదలకు కారణం ఏమిటి?

డిమాండుకు తగినట్టుగా ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగక స్థిరంగావుండటం, ప్రజలకు దేవ్యరూపంలో వచ్చే ఆదాయం పెరగటం, ప్రైవేటు వ్యాపారం పడిన ధాన్యాన్ని వెంటనే అమ్ముకుండా అధిక ధరలు వచ్చే వరకూ నిల్వచేయగలిగిన ధనిక రైతుల ఆర్థిక స్థితి ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు కారణమని అధ్యయన బ్యాంకు ప్రచురించిన రిపోర్టు ఆన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్ (1964-65) లో విమర్శించబడింది.

ధరలను అదుపులో పెట్టాలన్న తలంపుతో ప్రభుత్వం 9.4.65 లో కొన్ని తీవ్రమైన చర్యలు తీసికొనుటకు ప్రయత్నించింది.

ధరలను అదుపు చేయాలన్న తలంపుతో ధాన్యసేకరణ, అధిక గుమతులు, ప్రభుత్వ స్థాకుల నుండి విరివిగా ధాన్యం విడుదల, చౌకధరల దుకాణాల ఏర్పాటు, ఆహారధాన్యాల ధరల నిర్ణయం, జోనుల నిర్ణయం ఆహార ధాన్యాల లైసెన్సింగ్ రద్దుజారీ, బ్యాంకులు ఆహార ధాన్యాల వ్యాపారులకు అప్పులివ్వడంపై ఆంక్షల విధింపు, 1964 డిసెంబరులో ఎస్సెన్షియల్ కమెడిటీస్ ఎమెండ్‌మెంట్ ఆర్డు జారీ చేయటం వంటి చర్యలు ప్రభుత్వం తీసికున్నది చివర ఉదాహరించినచట్టం నేరం చేసిన వ్యాపారులను, ప్రభుత్వోద్యోగులను తక్షణం విచారించి తీవ్ర శిక్షలు విధించే అవకాశాన్ని స్తున్నది.

ఇవికాక దీర్ఘకాలిక చర్యలుగా పరి భావ్యసకి, బియ్యాన్ని, హోల్ సేల్, రిటెయిల్ ధరలనిర్ణయం, ఆహార కార్పొరేషన్ ఏర్పాటుకూడా చేసింది ప్రభుత్వం.

కాని ఈచర్యలేవీ ధరల పెరుగుదలను అరికట్టలేక పోయాయి. దీనికి ప్రధానముగా రెండుకారణాలున్నాయి. ఒకటి వైచరంలో ముఖ్యమైనవి పట్టిగా అమలు జరిపినే, కొన్ని వర్గాల వారి ఆసంతృప్తిని రేకెత్తించవలసివస్తుందని ప్రభుత్వం భయపడింది. రెండవ కారణం, విరీత లాభాలకు అలవాటుపడిన వ్యాపారులు, అనీతిపరులైన కొందరు ఉద్యోగులతో జట్టుకట్టి ప్రభుత్వ ఆదేశాలను కాస్త ధేనుగుగామార్చి నిరంతరాయ గా అనికలాభాలు అనుభవిస్తున్నారు.

అగ్నికి ఆజ్యంతోడె నట్టు ఆహారోత్పత్తి స్తంభించటమే కాక, ఈ సంవత్సరం వర్షాభావం వల్ల పంటలుపోయి, ఉత్పత్తి మామూలుకంటే తగ్గిపోయింది.

తీవ్రమనంలో పేర్కొన్నట్లు ఉత్పత్తిని పెంచటం ముఖ్యపరిష్కారమార్గాలలో ఒకటి. కాని ఉత్పత్తి పెంపునకున్న అవరోధాలను అధిగమించుటకున్న అవరోధాలను నిక్కచ్చిగా వివరించాం.

బ్యాంకులు అప్పులివ్వటంలో కొన్ని ఆటంకాలు విధించినా ఆహారధాన్యాలలో పెట్టుబడి వ్యాపారం నిమిత్తం ఘాటుగా సాగిపోతూనే వుంది. దీనికి కారణం అధికలాభార్జనా రులు చాచుకొన్న దొంగ బంగారం డబ్బే నన్నది ప్రభుత్వానికి కూడా తెలుసు వీటిని వెలికితీయటానికి ప్రభుత్వం కనీస ప్రయత్నం చేసినట్లు కనుపించటం లేదు. సాధించిన ఫలితాన్ని కొండనుతవ్వి ఎలుకను పట్టడంతో పోల్చవచ్చు.

ధరలైతేను, పంటను వెంటనే మార్కెట్టుకు విడుదల చేసేట్లు ప్రభుత్వం చేయలేకపోయింది.

ఈ విధంగా రిజర్వు బ్యాంకు సూచించిన రెండు పరిష్కార మార్గాలను ఆచరించటంలో ప్రభుత్వం విఫలమైంది. కనుకే ధరల స్థిరీకరణ జరగకపోగా కళ్ళెం వదలించుకొన్న గుర్రం వలె అవిదౌడుతీస్తున్నాయి.

పంటను వచ్చే నవంబరు, డిసెంబరు మాసాలలో ధరలుతగ్గటం సహజం. 1964-65 వ సంవత్సరములో 69 పాయింట్లు తగ్గి రెండు నెలల తర్వాత తిరిగి పెరగటం ప్రారంభించాయి. కాని 1965-66 సంవత్సరపు స్థితి దీనికి పూర్తిగా భిన్నముగా వుంది. 1966 ఏప్రిల్ బరులో 174.7 పాయింట్లుగా ఉన్న ధరలు 1966 జనవరిలో 170.9 కు తగ్గి ఫిబ్రవరి నుండి తిరిగి పెరగటం ప్రారంభించి, ఏప్రిల్ 30 వ తేదీకి 181.1 పాయింట్లకు చేరుకున్నాయి.

1963-64 సంవత్సరములో 17.6 పాయింట్లు, 1964-65 లో 8.6 పాయింట్లు పెరిగితే 1965-66 వ సంవత్సరములో 37 పాయింట్లు పెరిగాయి.

తీవ్రగతిని పెరుగుతున్న ధరల అదుపునకు తీవ్రమైన చర్యలు తీసికోవాలి. కీలెరిగి వాత పెట్టమన్నారు. వాత పెట్టే కీలుతుందనే భయం. దీనికి రోగనివారణ జరుగదు.

దురదృష్ట పళాత్తూ ఇట్టిచర్యలనుపట్టి ఉత్పత్తి కార్యక్రమానికిపూనుకున్నట్లు ఎఐసిసి తీర్మానమువల్ల స్పష్టపడుతున్నది. ఈ ఉపశమన కార్యక్రమమే వినియోగదారుల సహకార సంఘాల ద్వారా నిత్యజీవితావసరవస్తువుల పంపకం.

వినియోగదారుల సహకార సంఘాలు పనిచేస్తున్న తీరు

# మైక్రో సూక్ష్మజీవుల సహాయంతో ఆహార సమస్యా పరిష్కారము

విజ్ఞాన శాస్త్రమూ, ఇంజనీరింగూ అన్నదమ్ములలాంటివి. ఒకరిని అభివృద్ధి మరొకదాని సహకారం అవసరం. విజ్ఞాన శాస్త్రం పరిశోధించిన విజయాలను ఇంజనీరింగు ఉపయోగించుకుంటుంది. అలాగే ఇంజనీరింగునిర్మించిన పాధనాలను విజ్ఞానశాస్త్రము తన పరిశోధనలకుఉపయోగించుకుంటుంది. కిణ్వాలు, ఇంజనీరింగు పరికరాలను సప్లయిచేసి పుండకపోతే జీవశాస్త్రము యీరాదింగగా అభివృద్ధిచెంది వుండేదికాదు బహుశా ఇటీవలివరకూ ఇంజనీరింగును ఉపయోగించుకోకుండా వున్నది ఒక్క గణిత శాస్త్రమే అనవచ్చు. కాని యీరోజు ఇంజనీరింగు నిర్మించిన ఎలెక్ట్రానిక్ కంప్యూటర్లు (లెక్కల యంత్రాలు) గణిత శాస్త్రజ్ఞులకు బాగా తోడ్పడుతున్నాయి అదేవిధంగా ఎలెక్ట్రానిక్ సూక్ష్మదర్శినులు ప్రీసిషన్ పాధనాలు, రసాయనాలు జోడలుతీసే పాధనాలు జీవశాస్త్ర పరిశోధకులకు యెంతో సహాయపడుతున్నాయి

జీవ శాస్త్రానికి ఇంజనీరింగుకూ సున్న మైత్రి మరింత బలపడాలి మరింత విస్తృతం కావాలి జీవ రహస్యాలను తెలుసుకోవడం యీరోజెంతైనా అవసరం, యెందుచేతనంటే వాటికి పెరిగిపోతూన్న ప్రపంచ ఆహారాన్ని సప్లయిచేయడమనేది నేటి ప్రధాన సమస్య అన్నిటికంటే ముఖ్యముగా మేలురకమాంసకృతులు జారీకి సప్లయి చేయాలి ప్రస్తుతం ఉద్భిజ్జ పదార్థమైన పంటలే మానవులకూ, జంతువులకూ ముఖ్యమైన ఆహారాలుగా వుంటున్నాయి. అయినప్పటికీ వ్యవసాయానికి ఎక్కువ మానవశ్రమను అవసరమవుతోంది. మన అదుపుజల్లో వుండని వాతావరణ పరిస్థితులమీద ఆది ఆధారపడి వుండటమని చెప్తోంది. పొలాలలో గాకుండా, ఫాక్టరీలలో ఆహార పదార్థాలు ఉత్పత్తి, అయేటట్లు చేయగల్గితే అది ఒక పెద్ద విప్లవమే అవుతుంది.

అందుకోసం మేము తీసికున్నచర్యలు తీసుకుంటున్నాము ఆ సమయములో మైక్రో సూక్ష్మజీవులు మానవుని తోడ్పడజాయి. వాటికి చాలిన రసాయిన శాస్త్రజ్ఞులు లేరు. విరీతమైన వేగంతో మాంసకృతులను సంయోగ పదార్థాలు యీస్టు అనే పదార్థమూ, సూక్ష్మజీవులూ కనుగొనబడ్డాయి. అణువిచ్ఛేదనద్వారా వాటి కొనిదాను ఒకటి రెండు గంటలలో రెట్టింపు అవగలవు 1 కిలో బరువు గల కొన్ని మైక్రో సూక్ష్మజీవులు 7-8 గంటల్లో దాదాపు నూరు టన్నుల జీవాణుపదార్థాన్ని ఉత్పత్తి చేయగలవు ఆపదార్థములో పెక్కువ ఎమినో యాసిడ్స్ గల మేలురకమాంసకృతులున్నాయి. అని మనకి కావలసినంతగానే మనం ఆహారంగా ఉపయోగించుకోవచు నోలేకో ఇప్పుడే చెప్పజాలము దానికి పైయింకా పరిశోధన జరగవలసి వుంది. అయినప్పటికీ అది మనం ఇళ్ళల్లో వెంచుకునే అంతవులకు మంచిఆహారంగా ఉపయోగపడుతుంది ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం ఏమంటే యీమాంసకృతుల తయారు చేయడములో, మైక్రో సూక్ష్మజీవులు ఇతరశాస్త్రజ్ఞ పదార్థంఅనుకునేదానికి ఉపయోగిస్తుంటాయి.

అధికంగా "చమురునుంచి మాంసకృతులను కాజట్టడమే నేటి ప్రధాన కర్తవ్యం సోవియట్ దేశములో ఆ విషయంమైపరిశోధనలుజరుగుతున్నాయి 1965 వ సంవత్సరములో జరిగిన మెండెలీయేవ్ రసాయనిక శాస్త్రజ్ఞుల మహాసభలో పాల్గొన్నవారు కూడా ఆ పరిశోధనలను కొనసాగిస్తున్నారు.

నేనొక్క ఉదాహరణమాత్రమే చెప్పాను జీవశాస్త్రానికి సర్వంపనికి వచ్చేటట్లు సమస్యలుయింకా చాలావున్నాయి వాటన్నిటినీకూడా పరిష్కరించవలసి వుంది ఈ సందర్భములో జరిగే సృజనాత్మక పరిశోధనల ఫలితాలకోసం ప్రపంచమంతా యెదురుచూస్తున్నారు.

ఎలిజబెత్ గ్రాడిత్

# కేరళలో అతివాద కమ్యూనిస్టుల ఓటమికి కాంగ్రెసు కృషి

## రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చాండీ విలేకరులకు

ఎర్నాకులం, మే 25

వచ్చే సాధారణ ఎన్నికలలో, మంత్రి వర్గాన్ని పర్యవసానంగా కాపలవిన అలాన్ని సాధించుటకు కాంగ్రెసు ప్రయత్నిస్తుందని, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చాండీ ప్రకటించారు

కాంగ్రెసు తర్వాత గడించదగిన పార్టీగావున్న అతివాద కమ్యూనిస్టు పార్టీని ఇతరుల నుండి వేరుచేయుటకు కాము ప్రయత్నిస్తామన్నారు. ఇందుకు కాంగ్రెస్ నుండి వెళ్ళిపోయిన వారిని కూడా తిరిగి కమలోనికి తెచ్చుకొనుటకు ప్రయత్నిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి అన్నారు.

కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ వారు తిరిగి కాంగ్రెస్‌లో చేరితే వారి మీద తీసుకున్న చర్య తీసివేసామని కూడా వారు వేరుగా చూడవని కార్యదర్శి హామీ ఇచ్చారు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితులగూర్చి కామరాజ్‌తో సంప్రదించినట్లు కూడా శ్రీ చాండీ చెప్పారు

# వచ్చేనెలలో కప్పల్లేటివు కాంగ్రెసు సమావేశం

## జనరల్ సుహార్తో ప్రకటన

జకార్తా, మే 25

ఇండోనేషియా తిరిగి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించుటకు తమశక్తిని వినియోగిస్తామని జనరలు సుహార్తో ప్రకటించారు.

ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులు తమపరమనూ, పీపుల్స్ కన్సల్టేటివు కాంగ్రెస్ వచ్చే సమావేశములో సమావేశపరతకుదుతుందన్నారు.

తాము అత్యవసర పరిస్థితివల్ల పదవిని నిర్వహిస్తున్నామనీ, ఆధ్యక్షులు సుకర్నో తమ కిచ్చిన అధికారాన్ని ఎక్కువ కాలం వాటిని వినియోగించుకోలేమనీ సుహార్తో అన్నారు.

మాజీ ఆధ్యక్షులు డా॥ హట్టాను అధ్యక్షపదవికి జాతీయ రాజకీయ పార్టీలు సూచించినట్లు ఆంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

# విజయవాడ మునిసిపాలిటీ తీర్పుకు నోటీసు

## ఇచ్చే విషయాన్ని న్యాయశాఖ ఆలోచిస్తున్నట్లు తెలిపిన

హైదరాబాద్, మే 25

విజయవాడ మునిసిపాలిటీలో కొన్ని అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వానికి తెలిసిందనీ, ఈ చర్యలకు అవకాశ మిచ్చినందుకు మునిసిపాలిటీని ఎందుకు రద్దు చేయకూడదో సంజాయిషీ కోరుతామని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాఖ వారు త్వరలో నోటీసుజారీచేయచూస్తున్నట్లు తెలియవస్తున్నది.

కాంగ్రెసు పార్టీవారు కొందరు రాజీనామా చేయగా, చెయిర్మన్‌గా ఉన్న ఖుద్దూస్ కాంగ్రెసుకార్యదర్శి ప్రతిపక్షాల సహకారముతో వీరు కాలము వెళ్ళబుచ్చుచున్నారు.

# అంతర్జాతీయ వ్యవసాయ యంత్ర ప్రదర్శన

మాస్కో, మే 24

అంతర్జాతీయ వ్యవసాయ యంత్ర ప్రదర్శన సోవియట్ రాజధాని నేడు మాస్కోలో సోవియట్ దేశపు ప్రధానమంత్రి పదవ ఉపాధ్యాయుడు కిరిలెంకో మరుజోవ్ ప్రారంభించారు, ప్రదర్శనను ప్రారంభిస్తూ ఆయన, 700 యంత్రాగారాలు పరిశ్రమ సంస్థలు యంత్రాలను ప్రదర్శిస్తున్న ప్రదర్శనయొక్క ప్రాముఖ్యం గురించి నొక్కి చెప్పారు

"సోవియట్ దేశ వ్యవసాయ, పారిశ్రామిక విధానాలు యీ ప్రదర్శనలో ఉపయోగకరము, ప్రత్యేకాయకమూ అయిన అనేక విషయాలను చూడగలుగుతారు", అని మరుజోవ్ అన్నారు. వ్యవసాయరంగానికి కావలసినయంత్రాలన్నింటినీ ఉత్పత్తి చేసిన సోవియట్ దేశ వ్యవసాయ యంత్రోత్పత్తి పరిశ్రమ సాధించిన విజయాలు కూడా విదేశీయులకు అర్థమయ్యేలా చేయగలవన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

ప్రదర్శనలో పాల్గొంటున్న దేశాలే గాక ఇతర దేశాలు కూడా యీ ప్రదర్శనలో ఆసక్తి చూపుతున్నాయి. 860 మంది తోడుదారు ప్రదర్శనవ్యాపార తేరాదానికి అప్పుడే తమ వస్తువులను అమ్ముతామనీ ఇతర సంస్థ వస్తువులను కొంటామని లేఖలు వస్తున్నాయి ప్రదర్శన అంతమయ్యేటప్పుడు 150 పథకాలు బహుకరించబడుతాయి.

# ప్రత్యేక కొంకణి రాష్ట్రానికి గోవా నాయకుల డిమాండ్

బొంబాయి, మే 25

ప్రస్తుతం వెంటనే గోవారాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరణ అవసరమని ఆ తర్వాత క్రమముగా గోవాను విలీనము చేస్తూ ప్రత్యేక కొంకణి రాష్ట్రాన్ని రూపొందించాలని పేర్కొన్న గోవాలోని ప్రతిపక్ష నాయకుడు డా॥ జాక్ డి సెక్వెరా డిమాండ్ చేశారు.

ఈ ప్రత్యేక రాష్ట్రము కోరికను సాధించడానికి గోవా ప్రజలు శాంతియుతముగా మూకుమ్మడిగా ఆందోళన సాగించగలరని ఆయన చెప్పారు. వెంటనే ఆరంభమయ్యే ఈ ఆందోళన ప్రజాస్వామిక విధానాల ద్వారానే కొనసాగుతుందని డా॥ సెక్వెరా హామీ ఇచ్చారు.

కొంకణి రాష్ట్రము స్వరూపాన్ని ఆయన వివరిస్తూ సావంత్‌వాడి, రత్నగిరి జిల్లాలు (మహారాష్ట్ర) ఉత్తర, దక్షిణ కనరాజిల్లాలు (మైసూరు) కేంద్ర పాలిత ప్రదేశమైన గోవాలను కలుపుకొని ఈరాష్ట్రాన్ని రూపొందించాలని స్పష్టీకరించారు.

ఈ ప్రత్యేక రాష్ట్రము డిమాండును శ్రీ మొరార్జీ దేశాయి, శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ యస్ నిజలింగప్ప, శ్రీ హెచ్. వి. కామత్‌లు బలపరుస్తున్నారని డా॥ సెక్వెరియా తెలుపుతున్నారు.

మాతనముగా కొంకణి రాష్ట్రి మేర్పడితే దాను ఆదర్శరాష్ట్రముగా రూపొందించగలనని ఆయన చెప్పారు.

ఇటీవల జరిగిన కాంగ్రెస్ కొంకాయిలో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశానికి హాజరయినవారు, ఈడిమాండ్‌ను ప్రధానితో; కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తో ఆయన ప్రస్తావించారు.

# హోంగార్డుల రిక్రూట్‌మెంట్

హైదరాబాదు, మే 25

మల్లేపల్లి, నాంపల్లి, విజయనగరం కాలనీలకు చెందిన జిల్లా హోంగార్డుగా చేస్తున్నవారికి రిక్రూట్మెంటు మే 29 వ తేదీన ఉదయము 7-8 గంటలకు విజయనగర్ కాలనీ స్టేట్సు మైదానములో జరుగుతుంది 20-45 సంవత్సరాలమధ్య వయసులో ఉన్న దేహదార్ఢ్యంగల అభ్యర్థులు హోంగార్డు సిబ్బందిలో చేరదలచుకున్నవారు తప్పకుండా సరిగా హాజరుకావలసిందిగా కోరడ్డి.

# అంతర్జాతీయ హాకీ పోటీలో భారత దేశానికి విజయం

న్యూఢిల్లీ, మే 25

జర్మనీలో ఈనెల 23 వ తేదీన జరిగిన అంతర్జాతీయ హాకీ ఆటల పోటీలలో భారతదేశానికి విజయం లభించింది హాంబర్గులో హాంబర్గుమేయరు, జర్మనీలోని భారత రాయబారి సమక్షములో నిర్వహించిన ఈపోటీలో జర్మనీ హాకీక్రీడాకారులతో జట్టుతోఆడి భారత క్రీడాకారులు ఘన విజయం సాధించారు.

# సంక్షుభితంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ

## పునర్వ్యవస్థీకరించవలసి వున్నదని శ్రీమతి తారాకేశ్వరి సన్హా సూచన

బొంబాయి మే 25

భారత ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్థంగా వున్నదని మాజీ ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారాకేశ్వరి సిన్హా అన్నారు.

వ్యవసాయం పరిశ్రమలు వాణిజ్యము, విదేశీ సహాయం, వంటి ముఖ్య సమస్యలపై ప్రభుత్వం తన సాధనాలను పునర్వ్యవస్థీకరించాలని శ్రీమతి సిన్హా సూచించారు.

ఆభ్యుదయ కాముక బృందంవారు నిర్వహించిన సభలో భారత ఆర్థిక వ్యవస్థలో చెలరేగుతున్న అలజడులు తన్న అంశము పై ప్రసంగించారు.

భారత ఆర్థిక పరిస్థితిపై ఘోరమైన చిత్రాన్ని చూపి సభికులను ఆందోళన పరచడం తమ కిష్టంలేదని, అయినా పరిస్థితి అంత నిరాశా జనకంగా వుండటం చేత వాస్తవాన్ని చెప్పక తప్పటంలేదని శ్రీమతి సిన్హా అన్నారు.

దేశ ప్రజలలో సగం మందికి సరియయిన ఆహారం లభించట లేదనీ, దారిద్ర్యం, నిలయాభావం చేస్తున్నదనీ ఆహార ధాన్యాల కొరత ఉన్నదనీ శ్రీమతి తారాకేశ్వరిచెప్పారు.

ఏమైనప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభానికి లోనయినదనీ, దీని పునర్వ్యవస్థీకరించటం ప్రభుత్వ విధి అని విమర్శించారు.

# జూన్ 3, 4 తేదీలలో రాష్ట్ర 4 వ జరగతి ఉద్యోగుల వార్షిక సభలు

హైదరాబాదు, మే 25

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వాలుగవ తరగతి ఉద్యోగుల ఆరవ వార్షిక సమావేశాలు జూన్ మూడవ తేదీ సాయంత్రం 6 30 గం॥ లకు ఆర్థిక మంత్రి డా॥ కె.నాగిరెడ్డి ప్రారంభిస్తారు. సభకు శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షత వహిస్తారు.

వాల్గవతేదీ సమావేశాన్ని రాష్ట్ర నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు ప్రారంభిస్తారు.

# ప్రత్యేక కొంకణి రాష్ట్రానికి గోవా నాయకుల డిమాండ్

బొంబాయి, మే 25

ప్రస్తుతం వెంటనే గోవారాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరణ అవసరమని ఆ తర్వాత క్రమముగా గోవాను విలీనము చేస్తూ ప్రత్యేక కొంకణి రాష్ట్రాన్ని రూపొందించాలని పేర్కొన్న గోవాలోని ప్రతిపక్ష నాయకుడు డా॥ జాక్ డి సెక్వెరా డిమాండ్ చేశారు.

ఈ ప్రత్యేక రాష్ట్రము కోరికను సాధించడానికి గోవా ప్రజలు శాంతియుతముగా మూకుమ్మడిగా ఆందోళన సాగించగలరని ఆయన చెప్పారు. వెంటనే ఆరంభమయ్యే ఈ ఆందోళన ప్రజాస్వామిక విధానాల ద్వారానే కొనసాగుతుందని డా॥ సెక్వెరా హామీ ఇచ్చారు.

కొంకణి రాష్ట్రము స్వరూపాన్ని ఆయన వివరిస్తూ సావంత్‌వాడి, రత్నగిరి జిల్లాలు (మహారాష్ట్ర) ఉత్తర, దక్షిణ కనరాజిల్లాలు (మైసూరు) కేంద్ర పాలిత ప్రదేశమైన గోవాలను కలుపుకొని ఈరాష్ట్రాన్ని రూపొందించాలని స్పష్టీకరించారు.

ఈ ప్రత్యేక రాష్ట్రము డిమాండును శ్రీ మొరార్జీ దేశాయి, శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ యస్ నిజలింగప్ప, శ్రీ హెచ్. వి. కామత్‌లు బలపరుస్తున్నారని డా॥ సెక్వెరియా తెలుపుతున్నారు.

మాతనముగా కొంకణి రాష్ట్రి మేర్పడితే దాను ఆదర్శరాష్ట్రముగా రూపొందించగలనని ఆయన చెప్పారు.

ఇటీవల జరిగిన కాంగ్రెస్ కొంకాయిలో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశానికి హాజరయినవారు, ఈడిమాండ్‌ను ప్రధానితో; కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌తో ఆయన ప్రస్తావించారు.

# మే 31 న మహారాష్ట్రలో ప్రజా ప్రదర్శనలు హర్తాలు

పూనా, మే 25

ప్రతిపక్ష పార్టీ నాయకులు సభానిర్ణయములనుకొన్నతర్వాత మే 31 వ తేదీన శాంతియుతంగా హర్తాలు, మోర్చాలు ప్రదర్శనలు జరుపాలని పిలుపునిచ్చారు

మైసూరులోని మహారాష్ట్ర ప్రజలున్న ప్రాంతాలను మహారాష్ట్రలో విలీనం చేయాలన్న కోరికపై ఈ ఆందోళన జరుగుతున్నది.

ఉపవాస దీక్షలో వున్న వారిని బలవరచుటకు ఈ కార్యక్రమము తీసికొన్నట్లు వీరు ప్రకటించారు.

# బ్రిటన్ కోనావికుల సమ్మె మరో నెలరోజులు కొనసాగే సూచన

లండన్, మే 25

ప్రస్తుతం బ్రిటన్‌లో సాగుతున్న నావికుల సమ్మె 9వరోజులోకి అడుగిడింది బ్రిటన్ ఎగుమతులను కుంటుపరచి ఆర్థిక వ్యవస్థను అలహివపడుతున్న ఈసమ్మెమరో నెలరోజులపాటు కొనసాగగలదని నావికుల సంఘం నాయకుడు విలియమ్ హోగార్తు విన్న ఇక్కడ ప్రకటించాడు.

16 వేల మంది నావికులు పని ఆపివేసిన ఫలితంగా 520 నౌకలు నిలిచిపోయాయి. అయినా మొన్నటినుండి జరుగుతున్న సంప్రదింపులలోకలిచిన ఆక్యయిక పరిస్థితిని బ్రిటిషు ప్రభుత్వము నావికులపై ప్రయోగించడానికి సంకోచిస్తున్నది-

+-

# అమెరికా - రష్యాల తీవ్ర నడక

వాషింగ్టన్, మే 25

అమెరికా ఎక్కుపెట్టిన రష్యా తీవ్ర బాణం సంఖ్య పెరిగిందనీ, రష్యాపై అమెరికా ఎక్కుపెట్టినవి ఇంతకు నాలుగురెట్లున్నాయనీ అమెరికా అధికారులన్నారు.

రష్యా ఖండాంతర తీవ్రబాణసంఖ్య 270 నుండి 310 కు పెరిగిందని వీరు అంటున్నారు

అమెరికా భూమిమీదనుండి ప్రయోగించే 904 ఖండాంతర తీవ్ర బాణాలు, 38 పోలారిస్ జలాంతర్గాములు ఉన్నాయనీ, ఒక్కొక్కదానిలో 16 ఖండాంతర తీవ్రబాణాలున్నాయనీ అధికారులన్నారు.

రష్యాకు బాణ జలాంతర్గాములు 25 ఉన్నాయనీ, వీటిలో పది ఖండాంతర తీవ్రబాణాలను ప్రయోగించగలవనీ అంటున్నారు

# రిష్యా ప్రధానితో భారత రాయబారి చర్చలు

## తాష్కెంటు ఒప్పందం అమలు చర్చకు వచ్చినట్లు వెల్లడి

మాస్కో, మే 25

సోవియట్ ప్రధానితో, మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి.ఎన్. కౌల్, భారత, అంతర్జాతీయ సమస్యలపై సంప్రదింపులు జరిపారు. తాష్కెంటు భారత రాయబారి కొరకై ఏర్పాటైంది అంతర్జాతీయ సమస్యలతోపాటు తాష్కెంట్ ఒప్పందపు అమలుకూడా చర్చకు వచ్చినట్లు రాయబార కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ప్రణాళికల మంత్రి శ్రీ అశోక్ మెహతాలు సోవియట్ నాయకులతో సంప్రదింపులకు రానున్న విషయంకూడా వీరు చర్చించారు

శ్రీ కౌల్ వచ్చే మాసములోపదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భములో పరిచయస్థులకలుసుకొనివారటానికి వారు సంగోలియా వెళ్లుతున్నారు.

# తిరుచానూరు పంచాయితీ ఘర్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, మే 25

తిరుపతికి మూడుమైళ్ళ దూరంలో వున్న తిరుచానూరు గ్రామపంచాయితీ భవనానికి పంచాయితీ రాజ్ మంత్రి డా॥ ఎమ్మెస్ నరసయ్య ప్రారంభోత్సవం జరిపారు.

తిరుచానూరు నుంచిరోటి పథకానికి రు 3.6 లక్షలిచ్చిన పంచాయితీ లోరిండి.

తిరుచానూరు తిరుపతికి దగ్గరగా ఉన్నది గనుక దేవస్థానముపారు ఈ పథకానికి సొమ్మివ్వటం ఉచితమని అన్నారు.

# విశ్వవిద్యాలయాల సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం

హైదరాబాదు, మే 25

ఆంధ్ర ప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలు ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల చట్టాలలో మార్పులను ప్రవేశపెడుతూ రాష్ట్ర శాసనసభ రూపొందించిన సవరణబిల్లుకు రాష్ట్రగవర్నర్ ఆమోదించారు.

ఉస్మానియాకు సంబంధించి సంతపరకు ఈ రెండు సవరణ మాతన సైన్సుకాన్సలర్ నియామకం ఈ బిల్లు అమల్లోకి వచ్చిన 90 రోజుల్లోగా జరుగగలదని ఆ నియామకం జరిగి వెంటనే పాత వైస్‌చాన్సలర్ ఆపదవి వదలి వేయవలసి వుంటుందని వివరిస్తున్నది.

మంగల్ హాట్ సమీపమున ప్రభుత్వ దిలావర్ గంజ్
హెల్త్ క్యాంప్ వస్తువుల

## వేలం అమ్మకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ హెల్త్ జనరల్ ప్రాంతీయ
అసిస్టెంట్ డైరెక్టర్ ఉత్తర్వు ప్రకారం

మంగల్ హాట్ సమీపమున దిలావర్ గంజ్, హెల్త్ క్యాంప్ వద్ద 31-5-66 మంగళవారం ఉ॥ 10-0 గం॥ వేలాది అడుగుల కరుగే కెడ్డింగ్ షీట్స్, అనేక ఎంగిల్ ఐరన్, వందలాది వాటర్ పైప్స్ పైపులు 2½" 2", 1", 3/4" వందలాది టింక్ రిడ్జిలు. వేలాది అడుగుల బార్బర్డు వైర్ పట్టర్స్ వాటర్ టాప్ ఫిట్టింగ్స్ వేలాదిబండికడిలు, వెదుళ్ళు, తట్టలు, నట్స్, బోల్టు, స్క్రూస్, పాలిథిన్ షీట్స్ మరియు అనేకరకాల ఉపయోగాత్మక వస్తువులు. 1966 మే 29, 30 తేదీలు అది, సోమవారములు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్ ఫోన్: 44111



ఉపాధ్యాయుల కేంద్ర శిక్షణ సంస్థ మల్లేపల్లి, హైదరాబాద్

## క్రాఫ్ట్స్‌మన్ శిక్షణ పథకం

కేంద్ర శిక్షణ సంస్థకు అనుబంధింపబడిన మోడల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశము కొరకు అర్హులైన అభ్యర్థులనుండి ప్రత్యేకింపబడిన దరఖాస్తు పత్రములలో దరఖాస్తులు ప్రిన్సిపాలు సెంట్రల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇన్‌స్ట్రక్టర్స్, మల్లేపల్లి హైదరాబాదుకి కోరబడుతున్నాయి ఈ సంస్థలో క్రాఫ్ట్సుమెన్ శిక్షణ పథకంకింద ఈ కింది ఇంజినీరింగ్ వృత్తులలో శిక్షణ యివ్వబడుతుంది:

1. ఎలక్ట్రీషియన్
2. ఫిట్టర్
3. టర్నర్
4. మెకానిస్టు
5. మెకానిక్ (మోటారు)
6. మౌల్డర్
7. వైర్‌మన్
8. వెల్డింగ్ (గాస్ మరియు ఎలక్ట్రిక్)

కనీస విద్యార్హతలు: (1) ఎలక్ట్రీషియన్‌కు - ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలలో మెట్రిక్ కాని లేక దానికి సమానమైన పరీక్ష (2) ఇతర వృత్తులకు - మెట్రిక్ లేక దానికి సమానమైన పరీక్షకు రెండు తరగతులు తక్కువ. అయినప్పటికీ మెట్రిక్ పాసయినవారికి ఆధిక్యం చూపబడుతుంది.

అభిరుచి పరీక్ష: అర్హులైన అభ్యర్థులందరూ ప్రవేశానికి ముందు అభిరుచి పరీక్షకు కూర్చోవలసి వుంటుంది. ఈ సంస్థలో ప్రవేశం పొందడానికి ఈ అభిరుచి పరీక్షలో ఉత్తీర్ణత పొందవలసి వుంటుంది.

వయస్సు: మామూలుగా అభ్యర్థులు 1-8-66 నాటికి 15-25 సంవత్సరాల మధ్య వయస్సువారై వుండాలి. మరియు వీరు శిక్షణ పొందడానికి శారీరకంగా తగివుండాలి.

ఇతర షరతులు: ఈ సంస్థయొక్క నిబంధనలని, నియమాలని అనుసరించి నడుచుకుంటూనని మరియు శిక్షణ కాలం పూర్తి కాకుండా మధ్యన విడిచిపెట్టి వెళ్ళనని అభ్యర్థులు ప్రమాణం చెయ్యాలి. ఒకవేళ వారు కనుక సంస్థ యొక్క ఈ నియమాలని షరతులని ఉల్లంఘించినట్లయిన వారి శిక్షణ నిమిత్తం ఖర్చయిన సొమ్మునుగాని లేక తమకి ఉచితమని తోచిన యితర రకమైన సొమ్మునుగాని వసూలుచేయడానికి ప్రభుత్వానికి హక్కు వుంటుంది. ప్రవేశమును పొందిన తర్వాత శిక్షణదారులు రూ. 10/-ల మొత్తాన్ని కాషన్ మని (రక్షణ సొమ్ము) కింద జమచేయవలసి వుంటుంది. ట్రైనింగ్‌కు ఎట్టి ఫీజు లేదు. ఉచితంగాయివ్వబడుతుంది అటలు, వినోదకార్యక్రమం, వైద్యసహాయం శిక్షణదారులు పొందగలరు హాస్టలు వసతి వుండదు. వీరకన- విద్యార్హత- వీటి సమసరించి మొత్తం శిక్షణదారులలో 33 1/3 శాతానికి నెలకు రూ. 25/- చొప్పున స్టయిపెండులు యివ్వబడుతాయి. నడుస్తున్న యంత్రాల మీద కాని, వాటి దగ్గరకాని పని చేయవలసిన శిక్షణదారులకు అందుకు తగిన దుస్తులు ఉచితంగా యివ్వబడుతాయి వెల్డింగ్, మౌల్డర్ మరియు మెకానిక్ (మోటరు) లకు శిక్షణకాలం ఒక సంవత్సరం; తక్కిన వాటికి రెండు సంవత్సరాలు.

దరఖాస్తుపత్రాలు: ప్రత్యేకించబడిన దరఖాస్తు పత్రాలు వుచితంగా స్థానిక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో 19-5-66 నుండి 31-5-66 వరకు సెలవురోజులతో మధ్యాహ్నం 2 గం॥ నుండి 8-30 వరకున్ను శని వారాలైతే మధ్యాహ్నం 12 గంటలనుండి 1 గంటవరకున్ను లభిస్తాయి దరఖాస్తుపత్రాలు ఈ సంస్థనుండి కూడా 19-5-66 నుండి, 31-5-66 వరకు సెలవురోజులతో మధ్యాహ్నం 2 గం॥ నుండి 8-30 వరకున్ను, శనివారాలైతే మధ్యాహ్నం 12 గంటలనుండి 1 గంటవరకున్ను లభిస్తాయి.

షెడ్యూలు కులాల/తెగలకు రిజర్వేషన్: మొత్తం సీట్లలో 12½% మరియు 5% వరుసగా షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల వారికి రిజర్వుచేయబడ్డాయి.

కావలసినన్న అభ్యర్థులు, మార్కులు, ప్రవేశపుకార్డు మరియు, విద్య వయస్సులకు సంబంధించిన సర్టిఫికేట్ల పాక్షాంకిత నకళ్ళతో కూడా, పైకార్యాలయానికి 10-6-66 లోపల దరఖాస్తుపత్రాలని పంపాలి. ఇంటర్వ్యూకు పిలవబడిన అభ్యర్థులు తమ స్వంతఖర్చులతోనే హాజరుకావాలి, తరగతులు 1-8-66 ప్రారంభింపబడుతాయి.

DA-66/142



నేటిరాత్రి నేటిరాత్రి

కాలుమూలిన:

